నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)
- అభివృద్ధి పనులు పరిశీలన

మంగళగిరి: నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, నగర పాలక సంస్థ అధికారులు కూడా ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్లకు సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. నగరంలోని పాత మంగళగిరి అంజుమన్ శ్మశానవాటికలో చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ పాత మంగళగిరి అంజుమన్ శ్మశానవాటికలో సుమారు రూ.1.30 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణంతోపాటు అంతర్గత రోడ్లు, విద్యుత్, ముస్లిం సోదరుల జనాజా నమాజ్ కోసం షెడ్డు, మరుగుదొడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు, ఎండీ ఇక్బాల్ అహ్మద్, ఎండీ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

పెద కోనేరు అభివృద్ధి పనుల పరిశీలన

నగరంలోని లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానానికి చెందిన పెద కోనేరు (కల్యాణ పుష్కరిణి) అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి శనివారం పరిశీలించి దేవస్థాన అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఓ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అంజుమన్ శ్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) సూచించారు. శనివారం నగరంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలసి స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులు, పాలకవర్గ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ నేరెళ్ల లక్ష్మీరాధికతోపాటు పలువురు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్కేకు బార్ అసోసియేషన్ సభ్యుల కృతజ్ఞతలు

నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో శనివారం బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ మంగళగిరి ప్రాంత ప్రజల, న్యాయవాదుల చిరకాల కోరికగా మిగిలిన అదనపు కోర్టు మంజూరుకు ఎమ్మెల్యే ఆర్కే విశేష కృషి చేశారని కొనియాడారు. న్యాయవాదులు ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలకు జీఓ కాపీ, పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

గండాలయ స్వామి సన్నిధిని టూరిజంగా అభివృద్ధి చేసేందుకు కృషి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పర్యాటక శాఖ మంత్రి రోజా సహకారంతో నగరంలోని పానకాల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆవరణలోని కొండపై వేంచేసియున్న గండాలయ స్వామి సన్నిధానాన్ని టూరిజంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. శనివారం ఆయన ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలసి కొండపై గల గండాలయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో సుమారు రూ.1.50 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఆడిటర్ నరసింహారావులు మిత్ర బృందంగా ఏర్పడి సుమారు కోటి రూపాయల నిధులతో ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఆరేడు నెలల్లో పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నెలా అమావాస్య రోజున గండాలయస్వామికి పూజలు నిర్వహించేందుకు భక్తులు కొండపైకి తరలి వస్తున్నారని, వేసవిలో వారు ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో నగరానికి చెందిన దేవతి భగవన్నారాయణ సుమారు రూ.35 నుంచి రూ.40లక్షల వ్యయంతో ప్రసాదాల షెడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కేవలం మంగళగిరి ప్రాంత వాసులకే తెలిసిన గండాలయ స్వామిని ప్రపంచానికే పరిచయం చేయాలనే ఉద్దేశంతో దాతల సహకారంతో గండాలయ స్వామి సన్నిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.

క్లుప్తంగా

బడ్జెట్ నిధులు కేటాయింపులో మైనార్టీలకు అన్యాయం

వైఎస్సార్‌సీపీ జిల్లా మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని

తాడేపల్లిరూరల్: 2023–24 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేసిందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. శనివారం దుగ్గిరాలలోని ముర్తుజా నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ తమతోనే సాధ్యం అన్న బీజేపీ ప్రభుత్వానికి దేశ ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలన్న శ్రద్ధ ఆచరణలో కన్పించడం లేదని, బడ్జెట్‌లో దేశంలోని మైనార్టీ విద్యపై, మదర్సాలకు వ్యతిరేకంగా ప్రభావం చూపించదన్నారు. మదర్సాలు, మైనార్టీలకు విద్యా పథకానికి 160 కోట్ల నుంచి రూ.10 కోట్లకు కుదించి భారీ తగ్గింపు చేసి మైనార్టీలకు వ్యతిరేకంగా వక్రబుద్ధిని ప్రదర్శించడం దారుణమని అన్నారు. సమావేశంలో మైనార్టీ నేతలు పఠాన్, మస్తాన్ ఖాన్, షేక్ రషీద్ సాహెబ్, షేక్ హుసేన్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ విద్యార్థికి స్వర్ణం



తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి ఖేల్ ఇండియా యూత్ గేమ్స్‌లో స్వర్ణం సాధించినట్లు క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతనెల 30 నుంచి ఈనెల 6వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరుగుతున్న ఖేల్ ఇండియా యూత్ క్రీడల్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పోటీల్లో ముఖేష్ బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడని తెలిపారు. కేఎల్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ ఎ.జగదీష్, క్రీడల విభాగం ఇన్‌ఛార్జి డాక్టర్ కె.సుజాత, వ్యాయామ అధ్యాపకులు స్వర్ణ పతకం సాధించిన ముఖేష్‌ను అభినందించారు.

మహిళ ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు

తాడేపల్లిరూరల్: ప్రకాశం బ్యారేజ్ వద్ద ఎగువ ప్రాంతంలో నీటిలోకి దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నిస్తుండగా శనివారం ప్రకాశం బ్యారేజ్ ఔట్‌పోస్ట్ సిబ్బంది అడ్డుకుని ఆమెకు కౌన్సిలింగ్ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ భవానీపురానికి చెందిన అరుణ తన ఇద్దరు కూతుళ్లు, భర్త తన మాట వినడం లేదని మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకునేందుకు వచ్చింది. ప్రకాశం బ్యారేజ్ వద్ద 12వ పిల్లర్ వద్ద రైలింగ్ ఎక్కేందుకు ప్రయత్నించగా ఆటోవాళ్లు అడ్డుకున్నారు. సంఘటనా స్థలానికి వెళ్లిన ఔట్‌పోస్ట్ సిబ్బంది ఆమె ప్రయత్నాన్ని అడ్డుకుని కౌన్సెలింగ్ నిర్వహించి భర్త అప్పారావుకు అప్పగించినట్లు ఔట్‌పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు తెలిపారు.

నేడు రాష్ట్ర పెరిక భవన్ నిర్మాణానికి శంకుస్థాపన

తాడేపల్లిరూరల్: వడ్డేశ్వరంలో నిర్మించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెరిక భవనానికి ఆదివారం శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు కత్తిక రాఘవరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ బీసీ రాష్ట్ర అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన నాయకులు అత్తి సత్యనారాయణ (రాజమండ్రి)లు హాజరువుతారని వివరించారు.

మందు బాబుల ఆగడాలకు అడ్డుకట్ట

- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్
- అధికారులకు స్థానిక ప్రజల కృతజ్ఞతలు

మంగళగిరి: నగరంలోని పార్కు రోడ్డు సెంటర్‌లో ఉన్న నగర పాలక సంస్థ దుకాణాల సముదాయం వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను షిఫ్ట్ చేసి మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేశారు. గతంలో విద్యుత్‌శాఖ అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె తక్కువ ఎత్తులో ఉండటంతో సమీపంలో ఉన్న ప్రభుత్వ వైన్‌షాప్ వద్ద నుంచి మద్యం సీసాలను కొనుగోలు చేసి తీసుకువచ్చే కొందరు మద్యం బాబులు దానిని డైనింగ్ టేబుల్‌గా వినియోగించుకుంటూ పగలు, రాత్రి తేడా లేకుండా బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. మద్యం మత్తులో ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందనే విషయాన్ని స్థానిక ప్రజలు మీడియా ద్వారా విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన విద్యుత్ శాఖ డీఈఈ అక్కల సత్యనారాయణ శనివారం యుద్ధప్రాతిపదికన తన సిబ్బంది సహాయంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కనే ఎత్తుగా ఉన్న దిమ్మె పైకి మార్చి పాత ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను అక్కడి నుంచి తొలగించి సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. గత కొన్ని నెలలుగా మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేసిన విద్యుత్ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



కొత్త దిమ్మెపై ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

వలంటీర్‌కు ఎమ్మెల్యే ఆర్కే ఆర్థికసాయం

మంగళగిరి: అనారోగ్యంతో బాధపడుతున్న వలంటీర్‌కు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ఆర్థికసాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళగిరి మండలం కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన ఈపూరి దేవదానం నగర పరిధిలోని యర్రబాలెం 3వ సచివాలయంలో వలంటీర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొన్ని రోజుల కిందట కామెర్ల వ్యాధికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన అతను వైద్య ఖర్చులు కూడా చెల్లించుకోలేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రహించిన తోటి వలంటీర్లు విషయాన్ని ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన శనివారం నగరంలోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వలంటీర్ దేవదానం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు. వలంటీర్ దేవదానం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు ఎమ్మెల్యే ఆర్కేకి ఆయన కుటుంబ సభ్యులు, తోటి వలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు.



వలంటీర్‌కు రూ.50వేల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, చిరంజీవి

వాలీబాల్ పోటీల్లో నిడమర్రు విద్యార్థికి బంగారు పతకం

మంగళగిరి: యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 28 నుంచి 30వ తేదీ వరకు హరియానా రాష్ట్రంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నిడమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కట్టెపోగు మహేంద్ర ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శివనాగేశ్వరరావు తెలిపారు. శనివారం నిడమర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మహేంద్ర రాష్ట్రం తరపున ఆడి ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. పతకం సాధించిన మహేంద్రను పీడీ నూతక్కి రవి, పీఎంసీ చైర్మన్ బి రాంబాబు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.



బంగారు పతకం సాధించిన కట్టెపోగు మహేంద్రతో ఉపాధ్యాయులు

నీటి సరఫరా పునరుద్ధరణ

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెనుమాక ఓవర్‌హెడ్ ట్యాంకులకు తాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్లు పగిలిపోయాయి. శనివారం కార్పొరేషన్ అధికారులు తాత్కాలికంగా తాగునీటి సరఫరాను నిలిపివేసి రెండు గంటల వ్యవధిలో మరమ్మతులు నిర్వహించి పెనుమాకకు తాగునీటిని పునరుద్ధరించారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా అందకపోవడంతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వీటీజేఎం ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతీ, యువకులకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గొడవర్తి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు నెలల కాలపరిమితిలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, రెండు నెలల కాలపరిమితితో ఎకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇంటర్మీడియెట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన వారు రెండు పాస్‌పోర్టు ఫొటోలు, ఆధార్ జిరాక్స్ కాపీలతో ఈనెల 11వ తేదీలోగా తమ కళాశాలలో అందించాలని కోరారు. ఇతర వివరాలకు సెల్: 9705618919లలో సంప్రదించాలని కోరారు.

పైపులైన్ల మార్పిడి పనులు పూర్తి

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి దళితవాడలో కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేస్తున్న కొత్త జీవ పైప్‌లైన్లు శనివారం నాటికి పూర్తి చేశారు. ఉండవల్లి హరిజనవాడ ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి నివాసాలకు వెళ్లే పైపులైన్లు గతంలో అంగుళన్నర పైపులైనుతో తాగునీటిని సరఫరా చేసేవారు. ఆ పైపులైన్లు మరమ్మతులకు గురై తాగునీరు వృథా కావడంతో ఆ పైపులైన్లను తొలగించి రెండు అంగుళాల జీవ పైపులను ఏర్పాటు చేసి ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గతంలో కన్నా ప్రస్తుతం తాగునీరు ఎక్కువగా వస్తోందని స్థానికులు తెలిపారు.

క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

మంగళగిరి: నగరంలోని చినకాకాని జంజనం మంగళాద్రి ఐటీఐ కళాశాలలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం జరిగిన ఈ అవగాహన సదస్సుకు రేడియాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులు మంచి పోషకాహార పదార్థాలను తీసుకుని మంచి ఆరోగ్యవంతులుగా తయారు కావాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సతీష్, డాక్టర్ జాన్, కళాశాల ప్రిన్సిపల్ గోలి రాజశేఖర్, కరస్పాండెంట్ కె పాపారావు తదితరులు పాల్గొన్నారు.

బలమైన నాయకత్వంతో సమస్యలు పరిష్కారం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్

ఫిరంగిపురం: బలమైన నాయకత్వంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. గుంటూరు నుంచి శ్రీశైలం వెళుతూ మండలకేంద్రంలోని అంజిరెడ్డి కాంప్లెక్స్ వద్ద శనివారం డొక్కా మాణిక్యవరప్రసాద్ కొద్దిసేపు ఆగారు. పలువురు పార్టీ నాయకులు ఆయనను కలసి మండలంలోని నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టంగా ఉందని చెప్పారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళతానని, త్వరలో మంచిరోజులు వస్తాయని చెప్పారు. అనంతరం విజయదుర్గాకాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ నాయకుడు టి.సత్యంను పరామర్శించారు. ఆయన వెంట కె.సురేష్, బి.అంజిరెడ్డి, టి.రామకృష్ణారెడ్డి, మేడా బాబు, షేక్. అబ్దుల్ గఫార్, పి.థామాస్, లక్ష్మయ్య, టి.డేవిడ్, వి.రాము, కె.రామారావు, ఆర్.రంజన్‌బాబు, లింగారావు, వి.బ్రహ్మయ్య, రామమోహన్‌రెడ్డి, ఐజాక్, మస్తాన్‌వలి, ఆర్.సారథి, పి.సాగర్, ఆర్.కర్ణ పాల్గొన్నారు.

పరిసరాల పచ్చదనంతోనే ఆరోగ్యం

ఫిరంగిపురం: తమ చుట్టూ ఉండే పరిసరాలు పచ్చదనంగా ఉన్నప్పుడే ఆరోగ్యం చేకూరుతుందని సిస్టర్ కె.నిర్మలామేరి అన్నారు. మండలకేంద్రంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో(గ్రీన్ డే)ఉత్సవాన్ని శనివారం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం సిస్టర్ నిర్మలామేరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ ఇంటిలో శుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా తమ చుట్టు ప్రక్కల ఉండే పరిసరాల శుభ్రతలో భాగం పంచుకోవాలన్నారు. పచ్చదనం గురించి తెలియజేసేలా పలు రకాల నాటికలు ప్రదర్శించారు. మొక్కలు ఎలా పెంచుకోవాలో తెలిసేలా కొన్ని మొక్కలు తీసుకొనివచ్చి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ సిస్టర్ ఆరోగ్యమేరి, సిస్టర్ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ శ్రీదేవి జన్మదిన వేడుకలు

తాడికొండ: తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఢిల్లీలో కుమార్తె, పలువురు నాయకులతో కలిసి కేకును కత్తిరించి ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి సంబరాలు నిర్వహించగా గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, నవ్య మాదిగ చర్మకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వేజండ్ల సుబ్బారావు కేకును కత్తిరించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల కొండంత అభిమానం, ఆశీస్సులు తనకు ఎప్పుడూ ఉంటాయని, జన్మదినం సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు.

వంద మందికి కంటి పరీక్షలు

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం, మహానాడులలో నిర్వహించారు. సుమారు 100 మందికి కంటిపరీక్షలు నిర్వహించి, అవసరమైన 30 మందికి కళ్లజోళ్లు వేయించుకోవాలని సూచించగా, ఐదుగురికి కంటి ఆపరేషన్లు అవసరమని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కంటి సమస్యలు ఉన్న వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పారా మెడికల్ ఆప్తాలమిక్ ఆఫీసర్ వి.వి.కర్ణ కంటి పరీక్షలు నిర్వహించారు. ఆయా గ్రామ సచివాలయాల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలపై విద్యార్థులకు అవగాహన

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం చెడు వ్యసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనివర్సిటీ ఫార్మసీ ఆచార్యులు డాక్టర్ ఆర్.సుభాకరరాజు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించినపుడు వచ్చే మార్పులను గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లను, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ సీహెచ్ హనుమంతరావు, సహాయ ఆచార్యులు డాక్టర్ సుప్రియ, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పి.శ్రీకాంత్‌రెడ్డి లను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, విద్యార్థి వ్యవహారాల సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్, డాక్టర్ కె.ఆర్ఎస్.ప్రసాద్, సాక్ డైరెక్టర్ పి.సాయి విజయ్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూతు రమ్యలు అభినందించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఏడిబి కారంపూడి బ్రాంచ్, కారంపూడి, పల్నాడు జిల్లా.,

(APPENDIX-IV) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు: 2002) యొక్క రూల్ 8(1) ప్రకారం

[illegible] 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్రాంచ్, కారంపూడి, పల్నాడు జిల్లా [illegible] సెక్షన్ 13(12)కు [illegible] రూలు 3 [illegible] ఋణగ్రహీత(లు): శ్రీ [illegible] (ఋణగ్రహీత) [illegible] డోర్ నెం.1-25[illegible] [illegible] పల్నాడు జిల్లా., శ్రీ [illegible] (సహ-ఋణగ్రహీత) [illegible] డోర్ నెం.1-25[illegible] [illegible] పల్నాడు జిల్లా., వారు తేది.28-11-2022 నాటికి [illegible] అకౌంట్ నెం. 37245382475[illegible] [illegible] రూ.6,01,088/- [illegible] తేది.28-11-2022న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

[illegible] సెక్షన్ 13(4)కు [illegible] రూలు 8 & 9 ప్రకారము తేది.31-01-2023న [illegible] భౌతికాత్మక స్వాధీనత [illegible]

[illegible] తేది.28-11-2022 నాటికి [illegible] రూ.6,01,088/- [illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్రాంచ్, కారంపూడి, పల్నాడు జిల్లా [illegible]

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) [illegible]

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, నరసరావుపేట [illegible] ఫిరంగిపురం [illegible] డి.నెం.124/ఏ1ఏ, ప్లాట్ నెం.17లోని 678.28 [illegible] డాక్యుమెంట్ నెం. 1782/2012, తేది. 05.07.2012 (ప్రకారం) హద్దులు: తూర్పు: 25 [illegible] - 99'.2", దక్షిణం: [illegible] - 20'.00", పడమర: 65 [illegible] - 60'.00". ఉత్తరం: [illegible] నెం.16 - 65'.6".

తేది : 31-01-2023
ప్రదేశం : కారంపూడి
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) .....విశ్వాసానికి మారోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
27-33-40, మొదటి అంతస్థు, గూడవల్లి వారి వీధి, సిమెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట,
విజయవాడ - 520002. ఫోన్ :0866-2571633, 2571634.
ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible]

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ దార వెంకటేశ్వర వర ప్రసాద్ మరియు దార సీతామహాలక్ష్మి, (ఖాతా నెం. 05795015004713,05796015001341

డి.నెం.40-1-98/1, [illegible] విజయవాడ-520010. బ్రాంచ్ ఆఫీస్ : గవర్నర్‌పేట, విజయవాడ-057910

డిమాండ్ నోటీసు తేది : 21-07-2017 ప్రకారం తేది.30-09-2017 నాటికి బకాయి రూ.17,51,506/- [illegible] మరియు తేది.01-09-2017 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు [illegible]
లాంఛనాత్మక స్వాధీనత తేది : 05.10.2017

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 23.02.2023, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-
ఇ-వేలం తేది, సమయం 24-02-2023 ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ గం॥ 2.00 వరకు	

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎమ్‌డి)
డాక్యుమెంట్ నెం. 10437/2012, తేది.05.12.2022 ప్రకారం శ్రీ దార వెంకటేశ్వర వర ప్రసాద్ గారి పేరున గల ఆస్తి : షెడ్యూలు - ఏ : గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, [illegible] షెడ్యూలు - బి : [illegible] 776 [illegible] 94 [illegible] 100 [illegible]	రూ. 10.40 లక్షలు	రూ. 1.04 లక్షలు

2) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ నూతలపాటి [illegible], తండ్రి : శ్రీధర రావు, (ఖాతా నెం.10836015000253)

డి.నెం.40-5-7-17ఏ, [illegible] విజయవాడ-520010. బ్రాంచ్ ఆఫీస్ : [illegible], విజయవాడ

డిమాండ్ నోటీసు తేది : 01-11-2017 ప్రకారం తేది.01-01-2018 నాటికి బకాయి రూ.13,95,106/- [illegible] మరియు తేది.01-01-2018 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు [illegible]
లాంఛనాత్మక స్వాధీనత తేది : 12.01.2018

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 23.02.2023, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-
ఇ-వేలం తేది, సమయం 24-02-2022 ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ గం॥ 2.00 వరకు	

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎమ్‌డి)
డాక్యుమెంట్ నెం. 865/2012, తేది.01.02.2012 ప్రకారం శ్రీ నూతలపాటి [illegible] గారి పేరున గల ఆస్తి : షెడ్యూలు - ఏ : గుంటూరు జిల్లా, [illegible] షెడ్యూలు - బి : [illegible]	రూ. 10.40 లక్షలు	రూ. 1.04 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను [illegible]
2. [illegible]
3. [illegible]
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా [illegible] తేది.24-02-2023, [illegible] గం.11-00 ల నుండి మధ్యాహ్నం గం.2-00 ల వరకు [illegible]
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ibapi.in , https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/ , www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

ప్రదేశం : విజయవాడ, తేది : 04-02-2023 | సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన | సం/-అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్